# బైబిలుకు అపకీర్తి తెచ్చుటకు జరుగుచున్న యుద్ధము- కార్యక్రమము 1.

నేడు జాన్ ఆంకర్ బర్గ్ షో లో, కొందరు అడుగుతున్న ప్రశ్న నూతన నిబంధన పుస్తకములు వ్రాయబడక ముందు ప్రధముక క్రైస్తవులకు ఏది నిజమైన క్రైస్తవ విశ్వాసము ఏది కాదనేది ఎలా తెలిసింది? నూతన నిబంధన పుస్తకములుగా వేటి ఆధారముగా ఇవి చేర్చబడవలసిన పుస్తకములు ఇవి కాదని వారికెలా తెలిసినది? ఎవరీ నిర్ణయములను తీసుకున్నారు? ఈ రోజు ఈ ప్రత్యేక జాన్ ఆంకర్ బర్గ్ కార్యక్రమంలో మీరు తెలుసుకోనున్నారు.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** మా కార్యక్రమముకు స్వాగతము. నన్నీ ప్రశ్నను అడగనివ్వండి. నూతన నిబంధనలో ఉండవలసిన పుస్తకములుగా ఈ 27 పుస్తకములను ప్రాధమికి క్రైస్తవులు ఎలా నిర్ణయించారనుకుంటున్నారు? మీరు టెలివిజనులో వీటిని చూస్తున్నారు అనుకుంటున్నాను, మీరు పుస్తకములలో చదువుతున్నారు, ఈ సమాచారం మనకు ఎలా వచ్చినదని విషయముపై వేలకొలది విషయాలను గురించిన వాటిని మీరు అనేక కార్యక్రమములలో తప్పక చూచారు అనుకుంటున్నాను. ఒక క్రైసీతవుడు చెబుతున్న అసలైన పుస్తకములన్నీ ఎప్పుడో పోయినవని అయితే నాల్గవ శతాబ్దములో కాన్స్టంటైన్ కొందరు లేఖకులతో నూతనమైన వాటిని వ్రాయించాడని కొందరంటున్నారు. మరికొందరు అంత తప్పిదము జరిగి యుండదు, కాని మొదటి ప్రతులు తప్పక యుండకపోవచ్చును అంటున్నారు. ఇటువంటి వ్యక్తులను మేమడుగుతున్నాము, ప్రపంచములోని ఉత్తమ పండితులను, అటువంటి వారికి ప్రత్యేకముగా ఈ కార్యక్రమమును చూస్తున్న విద్యార్థులకు మీ జవాబు ఏమిటి.

డారెల్ బోక్ ఈయన నూతన నిబంధన పరిశోధనలో ఉపాధ్యాయుడుగా డల్లాస్ థియోలాజికల్ సెమినరీలో పనిచేస్తున్నారు. నేటి మా కార్యక్రమములో మీరు ఆయనను జాగ్రత్తగా గమనిస్తే ఆయన ABC మరియు NBC, మరియు ఫోక్స్ కార్యక్రమములలో లేక యేసును గురించిన చారిత్రక ప్రత్యేక కార్యక్రమములలో దాదాపుగా అన్ని సమయములలో చూచిన వ్యక్తి అని గ్రహిస్తారు. మరియు డా. దానియేలు బి. విల్లాస్ ఈయన నూతన నిబంధన అధ్యయనముల ఉపాధ్యాయుడుగా డల్లాస్ థియోలాజికల్ సెమినరీలో పనిచేస్తున్నారు. వ్రాత విమర్శలలోనూ నూతన నిబంధన గ్రీకు ప్రాధమిక ప్రచురణాలపై ప్రపంచ ప్రఖ్యాత అధికారిగా ఉన్న వ్యక్తి. నూతన నిబంధన ప్రతులపై జరుగుతున్న అధ్యయనముల సెంటరుకు అధ్యక్షుడుగా ఉన్నారు. ఆయన తన కాలీ సమయములో NET బైబిలులోని నూతన నిబంధన సీనియరు ఎడిటరుగా ఉన్నారు. ఆయన "స్టాండర్డ్ గ్రీక్ గ్రామర్ బియోన్డ్ ద బేసిక్స్, యెన్ ఎక్సజిటికల్ సింటాక్స్ ఆఫ్ ద న్యూ టెస్టమెంటు" ను వ్రాసారు. వీరిద్దరూ గొప్ప వారే.
డాన్, మీతో ప్రారంభిస్తాను. నూతన నిబంధన గ్రన్థములో చర్చబడవలసిన పుస్తకాలని ప్రాధమిక క్రైస్తవులు ఎలా గుర్తించారు?

**డా. దానియేలు బి వల్లాస్:** ఇది గొప్ప ప్రశ్న జాన్. దీనిని చేర్చాలి దేనిని చేర్చకూడదనే సంఘర్షణ జరుగుతున్న సమయములో మూడు ప్రాథమిక విషయాలను పరిగణించారని అనుకుంటున్నాను. మొదటి మనము పిలుస్తున్నటువంటి అపొస్తలత్వము, లేక దానిని మనము ఎంత ప్రారంభ కాలమునకు చెందినదని అనవచ్చును. అపోస్తలత్వము అంటే అది అపోస్తులుల చేత లేక అపోస్తులులతో సహకారులుగా ఉన్నవారిచే వ్రాయబడినదా? కాని ఎంత ప్రపంబా కాలమునకు చెందినదనే విషయాన్ని గమనిస్తే, అది కశ్చితముగా క్రీ. శ. 100 ముందే వ్రాయబడి యుండాలి. అది అపోస్తులులతో సహకారులచే, అపొస్తులులచే లేక ప్రత్యేక్ష సాక్షులలో ఒకరిచే లేక చివరికి రెండవ తరము క్రైస్తవులచే వ్రాయబడి యుండాలి.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** లేకుంటే వాటికి అధికారికత లేనట్లే.

**డా. దానియేలు బి వల్లాస్:** లేకుంటే వాటికి అధికారికత లేనట్లే.అనేక పండితులు నేడు నాల్గవ శతాబ్దము, ఐదవ శతాబ్దము, ఆరవ శతాబ్దపు ఆకరువరకు పుస్తకములు చేర్చబడుచు ఉన్నవని చెబుతున్నారు, అంటే దానర్ధము చేర్చబడే పద్ధతికి అంతము లేదు అంటే కేవలము ఈ 27 పుస్తకాలే లేక 27 పుస్తకాలే చేర్చబడాలని చెప్పగల అధికారి యెవ్వరునూ లేరంటున్నారు. మంచిది, అశిక్షితులైన వారు వాటిని చదువుతున్నప్పుడు వారికి కలిగే ఆలోచన ఏమంటే, ఓహ్, అప్పుడు వారు తోమా సువార్తను, మరియా సువార్తను ఫిలిప్పు సువార్తను పేతురు సువార్తను ఇలా రెండవ శతాబ్దములో వచ్చిన అన్నిరకములైన వ్రతాలను కూడా తీసుకుని యుండొచ్చును కదా. కొందరు అపోస్తులుల ఫాదరుల రచనలు, వాటిని కూడా గ్రంథస్థము కావించవచ్చును కదా.

కాని అది సత్యము కాదు. సత్యమేమంటే కేవలము అపోస్తలత్వము కలిగి ప్రాధమిక కాలమునకు చెందిన రచనలను మాత్రమే అధికారిక రచనలుగా ప్రాధమిక కాలమునుండే వారు గ్రహించారు. మీదగ్గర మొరటోరియాను ఫ్రాగ్మెంట్ ఉందనుకుంటాను, దానిని మనము తరువాత చర్చించనున్నామని అనుకుంటున్నాను, కాని మొరటోరియాను ఫ్రాగ్మెంట్ లో "మా కాలములో హీర్మేస్ గొఱ్ఱెల కాపరి వ్రాయబడినది" అని చెబుతున్నది. మా కాలములో అంటే ఆయన రెండవ శతాబ్దమును గురించి మాట్లాడుతున్నాడు. మరియు ఇది మంచి పుస్తకమని అతనంటున్నాడు. ఇది మంచిదే, అది అపోస్తులుల ఫాదరులచే వ్రాయబడినది. అది మంచి పుస్తకమే, ప్రోత్సాహ కరమైనదే కాని సంఘములో అందరి ఎదుట చదవ గలిగినది కాదు ఎందుకంటే ఇప్పటివరకు నేను చెప్పిన పుస్తకాలకున్న అధికారికత అనే ముద్ర దానికి లేదు. కనుక చివరి గుర్తింపు కాలము క్రీ. శ. 100 దాని తరువాతి పుస్తకములు చేర్చబడలేవు. క్రీ. శ 100 కు ముందున్నవాటికి అవకాశమున్నది.

రెండవ అధికారికత కాథోలిసిటి, అంటే అది రోమను కేథలికులకు చెందినదై యుండాలని కాదు, ఇది లోకములోని వారందరికీ చెందినదై యుండాలని అర్థము. ఆ పుస్తకమును అన్ని సంఘములు మరియు అపోస్తులుల ఆచారములు అన్ని అంగీకరించ గలిగి యుండి, ఈ బిషపులకు బోధించుచు, వారి తరువాతి నేటివరకు వచ్చుచున్న బిషపులకు బోధించగలుగులాగున ఉండవలెను. వారనేది, "ఇది ఆ వ్యక్తుల యొద్దకు తీసుకువెళ్ళునని తెలుసు. సనాతన

ఆచారమంటే ఏమిటో ఇది చెబుతున్నది. ఇది అపోస్తలుల యొద్దకు లేక వారి స్నేహితుల యొద్దకు తీసుకు వెళుతుంది. లేఖనమంటే అర్థమేమిటో యిది తెలియ చేస్తున్నదన్న విషయము మాకు తెలుసు అంటున్నారు".

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** మరియు మనము వాటిని రెండవ శతాబ్దములో కూడా గమనిస్తాము, నిజమేమంటే, వారు ఆ విషయమునే ఆలోచిస్తున్నారు. దానినే వారు చెబుతున్నారు.

**డా. దానియేలు బి వల్లాస్:** అవును. రెండవ శతాబ్దపు ప్రధమాంకములో వారు అపోస్తలుల అధికారికతపైనే ఎక్కువ ప్రధానీత ఉంచిరి. నూతన నిబంధన కూడా లేఖనముగానే పరిగణించాలనేట్టుగా ఆలోచించారో లేదు నాకు తెలియదు. అది మరొక విషయము దానిని మనము తరువాత చర్చిద్దాము, నేననుకుంటున్నాను. కాని ఈ రచనల అధికారికత విషయానికి వచ్చు సరికి, ఇది ప్రపంచ వ్యాప్తముగా నున్న అన్ని సంఘములచేత అంగీకరించబడ వలెను. దాని తరువాత ఇక మూడవ విషయము, అది సనాతనమై యుండవలెను. అనగా, అప్పటికే యేసును గురించిన సత్యమును బోదింస్తున్నట్లుగా భావించబడుతున్న ఇతర పత్రికలతో ఇది ఏకీభవించవలెను.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** డారెల్?

**డా. డారెల్ బోక్:** మంచిది, మూడవ విషయాన్ని గురించిన ముఖ్యవిషయ మేమనుకుంటున్నా నంటే, అది సనాతనమైనదిగా ఉండాలనే ఆలోచన, దానిలోని ముఖ్యవిషయము మాత్రము సనాతన బోధనకు అనుకూలమైనదై యుండాలి, మునుపుట్టి కార్యక్రమములలో మనము చర్చినట్లుగా అది సంఘములో అప్పటికే ఉన్న విషయాలను పోలి యుండాలి. అనగా, విద్యాభ్యసము ద్వారా, సిద్ధాంత పరమైన బోధనలు, కీర్తనలు, పాటలు పాడుట, సంస్కార విషయాలకు సంబంధించినవి. కనుక విశ్వాసమునుకు చెందిన నియమమున్నది. మనము కొన్ని సార్లు "రేగుల ఫీడ్" అనే మాటను వాడుదుము. విశ్వాస నియమమున్నది, మరియు ఈ పుస్తకములు వాటిని అనుకరించినవి. గ్రంధములో చేర్చబడక, గుర్తించబడక ఉన్నటువంటి అనేక పుస్తకములు ఈ రేగుల ఫీడ్ ను పాటించలేక పోవుట వలన ప్రక్కను ఉంచివేయ బడినవి. విశ్వాస నియమమును అవి పాటించలేక పోయినవి. కనుక అవి వాటిలో వ్రాయబడిన వాటి ఆధారముగా తృణీకరించబడినవి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఈ విషయము దగ్గరే ఆగుదాము. ఆసనాతనముగా కొన్ని పుస్తకములు ఉండుటకు కారణం మేమిటి, మరియు క్రైస్తవులు అంగీకరించిన విశ్వాసము ఏమిటి మరియు వీటిని మాత్రమే కాక మిగిలిన వాటినన్నిటినీ తృణీకరించునట్లు చేసిన ముఖ్య విశ్వాసములు ఏమిటి?

**డా. డారెల్ బోక్:** మంచిది, ముఖ్యమైన విశ్వాసము వాటిలో ఉండవలసినది ఏమిటంటే సృష్టికర్త దేవుడే; ఆయన సృష్టించిన సృష్టి మంచిది; మరియు యేసు పూర్తిగా మానవుడు మరియు నిజముగా దేవుడై యున్నాడు; మరియు విడుదల పొందుకొనవలసినది కేవలము మానవులో లేక వారి ప్రాణము మాత్రమే కాదు, కాని భౌతిక విషయాలన్నియూ అనగా సృష్టిలోని ప్రతి వస్తువును. సృష్టి సహితము దేవుని కుమారుల ప్రత్యేక్షత కొరకు ఎదురుచూచుచున్నది. రొమ్మ్ము ప్రత్రికలో ప్రఖ్యాత వాక్యభాగము 8 అధ్యాయములో ఉన్నది అక్కడ సృష్టి యావత్తును దేవుని కుమారుల ప్రత్యేక్షత కొరకు ఎదురుచూచుచున్నదని చెబుతున్నది. కనుక రక్షణ అనేది సృష్టిలోని ప్రతి

వస్తువుకు అందచేయబడుతుందనే ఆలోచన ప్రారంభమయినది. పునరుత్తనములో భౌతిక విషయముకూడా దాగియున్నది, అనగా కేవలము ఆత్మకు మాత్రమే నిత్యత్వముంటుందని అనుకోకూడదుకనుక ఆదిలో నాశనము చేయబడిన సృష్టి గురించిన ఆలోచన చేస్తూ దాని నాశనమునకు దేవుడు ప్రధాన కారకుడు కాదు కానీ వేరొక దేవుడు కారణమని చెప్పే బైబిలేతార వ్రాతలు చెబుతున్నవి. అనేక సార్లు యేసు పూర్తిగా మానవుడు కాదు. సాధారణముగా ప్రారంభ క్రైస్తవులలో సమస్య ఏమిటంటే యేసు దేవుడు అన్న విషయము కాదు, ఆసక్తికరంగా చూస్తే, సమస్య ఏమిటంటే యేసు పూర్తిగా మానవుడు కాదు. మీకు తెలుసా ఆయన ఇసుకలో తన కాళ్ళ గుర్తులను వదిలి వెళ్ళాడు, కానీ అది కేవలము గురుతులు మాత్రమే. ఇక ఆయన ప్రాణము....

**డా. దానియేలు బి వల్లాస్:** లేక ఆయన తన వెనుక వస్తున్న వారికి గురుతులేవైనా ఉంచలేదు.

**డా. డారెల్ బోక్:** కశ్చితముగా చెప్పారు, లేక ఆయన సముద్ర తీరమున నడిచాడు కానీ గురుతులేవీ విడిచిపెట్టలేదు. అంటే ఆయన సిలువలో మరణించి నప్పుడు మానవ శరీరములో నివసిస్తున్న ఆయన ఆత్మ విడిచి వెళ్ళిపోయినది, అంటే ఆయన నిజముగా శ్రమ అనుభవించలేదు. మీరలాంటివి చేసిన అదే క్షణములో, మీరిక్కడనుండి వెలుపలికి వెళ్ళిపోతారు. దాని తరువాత ఇక పునరుత్థానము నిజముగా జరిగినదనటానికి అవకాశముండదు. మీరిక్కడినుండి వెలుపలికి వెళ్ళిపోతారు. కనుక వీటిలోని కొన్ని విషయాలున్నవి అవి ఆ పుస్తకములు పరిగణించకుండా చేసినవి, అనేక విషయాలలో, ఆ పుస్తకాలు వ్రాయబడినవి మరియు అనేకులకు అందచేయబడిననూ. మరియు అదేమిటో వారికి తెలియును, కనుకనే వారు "ఇవి వాటికి సరిపోవు అని అన్నారు".

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** మంచిది. నేనది నమ్ముతాను. ఎప్పుడు కొన్ని పుస్తక చేర్చబడినవనే సత్యాన్ని మనమిప్పుడు గమనిద్దాము. సువార్తలను గురించి, నాలుగు సువార్తలను గురించి గొప్ప చర్చ జరిగింది. దీని నంతటిని డాన్ బ్రౌన్ వివరణ అంతా "ద డా విన్సీ కోడ్" చూస్తాము - దాదాపుగా 80 సువార్తలు వ్రాయబడినవి, కాని వాటిలో నాలుగు మాత్రమే తీసుకున్నారు, మిగిలినవి రాజకీయ సంబంధమైనవి, బ్లా, బ్లా, బ్లా. నిజమేమంటే, చరిత్రలో అసలు జరిగినదేమిటో మాట్లాడుకుందాము. ప్రారంభ సంఘము ఎంత ముందుగా, లేక ఎంత ముందుగా ఈ నాలుగు సువార్తలనే గ్రంధములో చేర్చవలసిన నాలుగు సువార్తలని పార్రంభ సంఘము గుర్తించింది?

**డా. దానియేలు బి వల్లాస్:** మనము డాన్ బ్రౌన్ గారి 80 సువార్తలతో ప్రారంబిద్దాము, అతనికా సంఖ్య ఎక్కడనుండి వచ్చిందో నాకు తెలియదు. కాని ఒక్క విషయము, ఆనాటి కాలములో ఎన్ని సువార్తలు సంఘములో వ్యాపించి యున్నవో మనకు కశ్చితముగా తెలియదు. ఏదేమైననూ, ఆయన చెబుతున్న విషయముకూడా అవి ప్రారంభ కాలమునకు చెందినవే, కాని అవి అప్పటివి కావు. మనకు వ్రాతలుగా ఉన్నవి మొదటి శతాబ్దమునకు చెందినవిగా గ్రంథస్థము చేయబడిన నాలుగు సువార్తలే. వాటి తరువాత 2,3 చివరికి 9 శతాబ్దము వరకు కూడా వ్రాయబడిన సువార్తలు ఉన్నవి. ఈ వ్రాతలన్నిటినీ మీరు లెక్కిస్తే అనగా 2 నుండి 9 ఆ లెక్కకొస్తే 11 శతాబ్దము వరకు - సూడో- మత్తయిగా పిలుస్తున్నది 9 శతాబ్దము నాటిదని మీకు తెలుసు- అవన్నియూ దాదాపు 45 నుండి 60 సువార్తలు అవుతాయి, అంతవరకే వస్తాయి. కాని అవన్నియూ పత్రికలే. అది అసలు విషయము. ఇప్పుడు, నేనిక్కడ

వాదించుచున్న మొదటి విషయమిదే, ఇప్పుడు మనకు లభించిన ప్రప్రథమ వ్రాతలను గమనిద్దాము, అనగా నాలుగు సువార్తలు.

అయితే నేడు అనుకూల గ్రహించని విషయము ఏమిటంటే నేడు మనము కుడివైపున గట్టిగా కుట్టి కాగితాలను త్రిప్పడానికి వాడే పద్ధతిని కోడ్స్ అంటారు. దీనిని మొదటి శతాబ్దపు చివరి దశకంలో కనుగుని యుంటారు. మరియు ఈ పద్ధతిని క్రైస్తవులే ప్రారంభించినట్లుగా మరియు ప్రసిద్ధిలోనికి తెచ్చినట్లుగా చివరికి దానిని పూర్తిగా ఉపయోగించుకున్నట్లుగా మనకు కశ్చితమైన ఆధారాలున్నవి. ఎందుకనగా క్రీస్తు శకం మొదటి 5 శతాబ్దములలో, క్రైస్తవులు తమ పుస్తకాలలో 80 శాతం వరకు కోడ్స్ పద్ధతినే ఉపయోగించగా మిగిలిన ప్రపంచము కేవలము 20 పాత్మ మాత్రమే కోడ్స్ పద్ధతిని వాడిరి. కనుక మిగిలిన వారందరికన్నా ఎంతో ఎక్కువగా దేనిని ఉపయోగించింది క్రైస్తవులే. ఈ కోడ్స్ పద్ధతిలో ఎక్కువ పుస్తకాలను ఒక్కచోటనే కలిపియుంచుటకు సౌలభ్యముగా ఉంటుందని అదే చుట్టలుగా ఉంచినట్లయితే కేవలము లూకా సువార్త అంత ఒక్క పుస్తకమును మాత్రమే ఉంచగలమని కొందరు సలహా ఇస్తున్నారు. చుట్టాలలో నాలుగు సువార్తలను మీరు ఉంచలేరు. కనుక క్రైస్తవులు  కోడెక్స్ పద్దతిని ఉపయోగించడానికి మూలకారణము నాలుగు సువార్తలను ఒక్కచోటనే ఉంచవచ్చును. కనుకనే భద్రపర్చుకుని మరియు స్తుతించునట్లుగా దాచి ఉంచగల  సువార్తలు ఇవే అని మనము చెప్పగలుగునట్లుగా చూపగల పుస్తకములివని చెప్పవచ్చును.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** మీరు అపోస్తలులను వారు విద్యార్థులను, ఆ విద్యార్థుల విద్యార్థులను  మీరు పరిశీలించినప్పుడు మీకు ప్రత్యేకమైన మాటలుగా అనిపిస్తున్న మాటలేమిటి. వారి తర్వాత సంఘనాయకులు ఒకరి తరువాత ఒకరుగా వ్రాస్తూ సిద్ధాంత విశ్వాసములను కొనసాగిస్తూ వచ్చారు. మనకు నాలుగు సువార్తలు కలవు మరియు నాలుగు సువార్తలే ఉన్నావనే విషయాన్ని ఎప్పుడు చెప్పుటను ప్రారంభించారు?

**డా. డారెల్ బోక్:** మంచిది, రెండవ శతాబ్దములో జరిగినదేమంటే ఇదే. రెండవ శతాబ్దపు ప్రధమాంకమును మీరు గమనిస్తే, ఇప్పుడు మనము అపోస్తలుల ఫాదరులను గురించి మాట్లాడుతున్నాము,ఈ తరము మొదటి క్లెమెంటుతో ప్రారంభమౌతుంది, మీకు తెలుసా, ఈయన అపోస్తలుల దగ్గర నేర్చుకున్నాడు కాని స్వయముగా అపోస్తలుడు కాదు, మీరు జస్టిన్ మార్టైర్ గమనించండి, ఆయన ఒక సైన్యాధికారి విశ్వాసమునకు మొదటి ఉత్తరవాదిగా ఉన్నాడు. వీరు వ్రాసిన పుస్తకాలను కలిపి అపోస్తలిక్ ఫాదర్స్ అని పిలిచారు వీరు ఆ పుస్తకాలను వ్రాసిన వారు. వీరు సాధారణముగా మొదటి భాగము అనగా 2శతాబ్దపు ప్రథమార్ధముకు చెందిన వారు. మీరు వారి వ్రాయతలను చూసినట్లయితే, ఎంత త్వరగా నూతన నిబంధనలోని పుస్తకాలు వ్రాయబడుట ముగించబడినది ఎంత త్వరగా అవి కనుగొనబడినవని అడుగుతారు. దానికి జవాబేమంటే, మీరనుకున్నంత త్వరగా కాదు. అంతేకాదు అంత త్వరగా కూడా కనుగొనబడలేదు.

ఇప్పుడు, నూతన నిబంధనలోని విషయాలకు సారోప్యమైన విషయాలు వాటిలో అనేకమైనవి కలవు, కనుక బైబిలులోని పుస్తకములలో నున్న విషయాలను మనము తీసుకుంటున్నామా లేక బైబిలు పుస్తకములలోని ఆచారములను పోలిన వాటిని గురించిన విషయాలను తీసుకుంటున్నారా అనేది చెప్పడము కష్టము. అలాంటి పరిస్థితి. అది మీకు విషయమును కఠినతరం చేయడానికి కాదు కాని, ప్రజలు పుస్తకముల లోని వాటిని తీసుకోవడము కాదు

కాని వేదాంత విషయాలను తెలుసుకోడానికి మాత్రమే. మనకు జస్టిన్ మార్టైర్ మరియు యిరేనియసు తెలుసు. అసలు జరిగినదేమంటే మిగిలిన ఉద్యమాలు మెల్లగా మొదలవుట ప్రారంభమయినది. ఈలాగున ఉద్యమాలు మొదలవుట ప్రారంభమయినప్పుడు వారి వేదాంతమును సరైనదని నిరూపించడానికి వారు తమకు తాముగా అధికారులుగా భావించుకుని తమ వేదాంతముతో కూడిన రచనలు వ్రాయటం ప్రారంభించారు. కనుక ఇప్పుడు మనము ఎవరిది సరైనది ఎవరిది కాదని ప్రశ్నించుకోవలసిన పరిస్థితి వచ్చినది. ఈవిధమైన సంభాషణ జరిగుతున్నప్పుడు మన విశ్వాసమును వ్యక్తము చేసే పుస్తకములు ఎవని ఆలోచించడం ప్రారంభిస్తాము.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** మంచిది, ఇప్పుడు మనము విరామం తీసుకోనున్నాము, తిరిగి వచ్చినప్పుడు దీనినే కొనసాగించనున్నాము మరియు నైసియా సమావేశము వరకు తరువాత అతినేసియస్ వరకు ఉన్న కాలముల క్రమమును గురించి, మరియు "ఇవే ఉన్నవి" అని అతడు చెప్పిన గురించి చెప్పనున్నాము. ఈ పుస్తకములను గుర్తించుట, వాటిని క్రమముగా చేర్చుట ఇవే ఉన్నవని చెప్పేంతవరకు ఎలాగున గుర్తించగలిగారు? మరియు ఎంత త్వరగా వారిలోని కొందరు ఇవే ఉన్నవని చెప్పగలిగారు. మంచిది, మేము తిరిగి వచ్చినప్పుడు దీనిని చర్చించనున్నాము త్వరగా వచ్చేస్తాము.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** మంచిది, మేము తిరిగి వచ్చాము. మరియు మనము ప్రపంచములోని ఉత్తమ పండితులతో మాట్లాడుతున్నాము, డా. డారెల్ బోక్ మరియు డా. డానియెల్ బి. వాల్లాస్. మరియు మనము చర్చిస్తున్న ముఖ్య ప్రశ్న, నేది నూతన నిబంధనలో గ్రంథస్థము చేయబడిన పుస్తకములు ఎలా ప్రపంచములో లభించాయి, ప్రారంభ క్రైస్తవులు వీటిని ఎంచుకోవాలో ఎలా తెలుసుకున్నారు? ఈ విషయాలు మీకు అపోస్తలుల దగ్గరనుండి మరియు అపోస్తలుల సహచరులనుండి లభిస్తున్నవి, కాని తరువాతి కాలములో వారు ఇవి మాత్రమే ఇవి మాత్రమే చేర్చబడాలని చెప్పారు, మరియు అదే గ్రంథస్థ పుస్తకములుగా క్రైస్తవులు అధికారికంగా పరిగణలోనికి తీసుకున్న పుస్తకాలుగా మార్చబడినవి. మిగిలినవి దీనిలో భాగము కాదని చెప్పడానికి ఇది మరొక మార్గము కదా? ఇక్కడనుండి ప్రారంభించండి. ఈ పుస్తకాలనే వారెలా చేర్చినారు? చరిత్రలో దీనిని మనకు తెలియచేయు సూచనలేమిటి?

**డా. డారెల్ బోక్:** మంచిది, మనము జస్టిన్ మార్టైర్ తో ప్రారంబిద్దాము ఈయనే వీటిని చాలా ఎక్కువగా ప్రస్తావించేతను ప్రారంభించిన వ్యక్తి, మరియు ఇవి ఈ సమాచారం నుండి వస్తున్నాయనే వాటిపై ఏవిధమైన వాదనయు లేదు. ఆయన క్రైస్తవ విశ్వాసముకు ఉత్తరవాదిగా ఉన్నాడు కనుక దానికి అనుకూలముగా ఈవాదనను ఉపయోగించుకున్నాడు. వాటి తరువాత మీరు టాటియను దగ్గరకు వస్తారు. టాటియను నేనిష్టపడతాను. టాటియనుకు గొప్ప ఆలోచన ఉన్నది. ఆయన నాలుగు సువార్తలు ఉండుట కొంత సందిగ్ధముగానే ఉన్నదని మీకు తెలుసు కదా అన్నాడు. దీనిని ఒకే కథలో ఎందుకు మనము చెప్పకూడదు? ఒకే పెద్ద సువార్తను మనము ఏర్పాటుకచేసుకుందాము దానిని మనము, మీకు తెలుసా, దానిని మనము డియాటస్సరోన్ అందామన్నాడు. ఇప్పుడు, ఇది ఎవ్వరినీ దేనికిని ఉపయోగపడదు, ఎందుకంటే ఎవ్వరినీ లాటిను భాష రాదు. కాని మీకు లాటింబి వస్తే దానర్ధము "నాలుగు సువార్తలను కలిపి". కనుక అతడేమి చేస్తున్నాడంటే, అతడు నాలుగింటిలో విషయాలను జోడించి

వాటికి మరికొన్ని కలుపుతున్నారు. వాటన్నిటినీ ఒక క్రమ పద్ధతిలో చేకూర్చి దానిని సంఘమును ఒక నూతన శక్తివంతమైన పుస్తకంగా అందించి ఒకేసారి సువార్తలలోని సంగతులను వివరించాలని అనుకున్నాడు. ఇది విషయాలను క్రోడీకరించనట్లుగా ఉంటుంది. ఇది కొన్ని సందర్భముల విషయములో ప్రార్థనలలో ఉపయోగించుటకు మరియు సంఘములో ఉపయోగకరంగా ఉన్ననూ నాలుగు సువార్తల స్థానమును ఆక్రమించలేక పోయినది. ఎందుకు? ఎందుకంటే నాలుగు సువార్తలు ఇతర పుస్తకములు మార్చలేనంతటి స్థానమును ఆక్రమించాయి. మరియు ఇది క్రీ. శ 170 విషయము.

180 లో మనకు యిరేనియసు రచనలు వచ్చాయి. ఆయన కేవలము నాలుగు సువార్తలే ఉన్నవని అంటున్నాడు. కథకు ముగింపు. కనుక మనము రెండవ శతాబ్దము చివరికి వచ్చునప్పటికి, మనకు గ్రంథములోని ముఖ్య భాగము పూర్తయినది. మీకు తెలుసా, కొన్ని సమయాలలో ప్రజలంటారు, "మంచిది గ్రంథస్థము చేయబడుట నాల్గవ శతాబ్దపు మధ్య వరకు పూర్తికాలేదు". సరిగా చెప్పాలంటే అది నిజమే కాని అది కూడా తప్పు మార్గములోనికే నడిపిస్తుంది. ఎందుకంటే అందవ శతాబ్దపు చివరికి వచ్చుసరికే నూతన నిబంధనలో 20 నుండి 21 పుస్తకాలు అధికారికంగా చేర్చబడినవి. వాటిలో నాలుగు సువార్తలు, అపొస్తులులా కార్యములు, పౌలు ప్రత్రికలలో అధిక శాతము మరియు 1పేతురు కూడా చేర్చబడి యుండవచ్చును. కనుక వీటినట్టినీ ఒకచోటుకు చేర్చితే రెండవ శతాబ్దపు అంతముకే నూతన నిబంధనకు ఒక రూపము వచ్చినది.

ఇక తరువాతి కనుగొనబడిన పుస్తకములను చేర్చాలా వద్దా అన్నవిషయములో ఎన్ని ప్రశ్నలు ఉత్పన్నమవుట వలన సంభాషణ నాల్గవ శతాబ్దపు మధ్య వరకు కొనసాగింది. ఆ పుస్తకాలు చిన్నవి లేక ప్రకటన గ్రంథము వాలే భిన్న మైనవిగా అనిపించినవి. యూదా, ఫిలొమోను మరియు 2 పేతురువలే చిన్నవి. 2 పేతురు మరియు యోదా కొంతవరకు అంత్యకాలమునకు చెందినవి, కనుక ఇవి కొద్దిగా భిన్నమైనవి.  కనుక అవి చేర్చబడటానికి కొంత సమయము పట్టినది. అదే సమయములో కొన్ని పుత్తకములు చేర్చబడలేదు: 1 క్లెమెంటు, డిడాకే, షెపర్డ్ ఆఫ్ హీర్మేస్, వీటిని కొందరు ఒక సమయములో అధికారికమైనవిగా భావించారు, కాని మిగిలిన పుస్తకముల వలె ఇవి అధికారికతను సంపాదించుకోలేక పోయినవి. కనుక చివరికి మనము క్రీ. శ 367 కు చేరుకున్నాము. అతినేసియస్ ఫిస్టల్ పత్రికగా పిలుస్తున్న దానిని వ్రాసాడు, దానిలో 27 పుస్తకముల పేర్లు వ్రాసాడు. మరియు తరువాత ఇవి సమావేశములలో తిరిగి నిర్ధారించబడినవి ఇది మనలను నాల్గవ శతాబ్దపు చివరకు మరియు ఐదవ శతాబ్దపు ప్రారంభముకు తీసుకువస్తుంది.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** మంచిది. కొంచము వెనక్కి వెళ్లాము. నిజాముగా మనమీ శీర్షికను మన కార్యక్రమంలో ప్రారంభించినప్పుడు, మనము చెప్పిన విషయము యేసు ఉన్నారు, ఆయన 12 గురిని ఏర్పాటుచేసుకున్నారు, వారే అపోస్తులులు అన్నాము. వారు యేసు సమాధిలో ఉంచబడిన 50 రోజులకు వచ్చిన పెంతేకొస్తు రోజున భోదించారు. దాని తర్వాత వారే సజీవులైన అపోస్తులులుగా ఉండి పత్రికలను మరియు పుస్తకములను వ్రాసారు. ఇప్పటికి బాగానే ఉంది, ఇప్పుడు మనము నూతన నిబంధనగా పిలుస్తూ మనము అన్నిచెట్లకు తీసుకు వెళుతున్న దానిలో గ్రంథస్థము

చేయబడి అతినేసియాసుచే ఇవే చేర్చబడినవి, వీటిని మించి మిగిలినవి చేర్చబడవని చెప్పబడిన మనము ప్రాధమికంగా పిలుస్తున్నవన్నీ రెండవ శతాబ్దపు చివరకు సమకూర్చబడినవి.

**డా. డారెల్ బోక్:** కానిష్టంటైనుకు చాలా ముందే. ఇది ముఖ్యమైనది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఇది ప్రధాన విషయము. కానీ సత్యమేమంటే ఈ పుస్తకములు మూలలను గమనించండి. ఇది చెప్పినప్పుడు నిజముగా ఆశ్చర్యము కలిగించే అంశము. దీనినిక్కడే విడిచిపెట్టండి.

**డా. డారెల్ బోక్:** మంచిది, ప్రధాన మూలము, ప్రధాన మూలము రెండవ శతాబ్దపు అంతముకు కూర్పు పూర్తికావచ్చినదని చెప్పగలిగినది యిరేనియసు . ఆయన వ్రాస్తూ నాలుగు సువార్తలను వివరించాడు, మరియు ఆయన చెప్పినది.... ఇప్పుడు ఆయన మనమెన్నడూ చేయనటువంటి వాదనను చేస్తున్నాడు, సరేనా? ఇది అలంకారిత వాదన. ఆయన ప్రధానముగా అంటాడు, నాలుగు మూలలు మరియు ప్రపంచముకు నాలుగు వైపులనుండి గాలి వేస్తున్నట్లుగా నాలుగు సువార్తలు ఉండాలి. కాని విషయమేమంటే, ఇది ఎంత నిర్థారించబడినదో చెబుతున్నది. ఇది ప్రకృతి వంటిది, సరేనా? ఇదే ఆయన చెబుతున్నది.

**డా. దానియేలు బి వల్లాస్:** మరియు ఆయన నూతన విషయమేమీ చెప్పుటలేదు. ఆయన అటువంటి మాటను చెప్పలేడు. దానికి తప్పక ఎంతో ఆచారము తోడుకావలసి యుంటుంది.

**డా. డారెల్ బోక్:** ఇది తప్పక సత్యములోని మరియు ప్రజలలోను నాటుకొనవలసి యుంటుంది, "ఒక నిమిషం ఆగండి, ఒక నిమిషం ఆగండి. లేదు, అవి కేవలము నాలుగే కాదు. వాటితో పాటుగా నాకు తెలిసిన 5 లేక 6 పుస్తకాలున్నవి... ". లేదు, ఈ మాట ఆయన చెప్పడానికి ఒకే ఒక మార్గము వాటిలో అప్పుడు జరుగుతున్న విషయాలు ప్రస్తావించబడుట.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** కాని 27 పుస్తకాలు చేర్చబడటానికి 9 మూల కారణములు కలవు. అవేమిటి?

**డా. డారెల్ బోక్:** అవును. నూతన నిబంధనలో చెర్చబడి ముగించబడుటకు 9 మంది దానికి ప్రధానముగా ఉపకరించారు. వారెవరనగా మత్తయి; మార్కు; లూకా/ అపో. కా. చేర్చబడుటకు లూకా; యోహాను, యోహాను పత్రికలు మరియు ప్రకటన చేర్చబడుటకు యోహాను. కొందరు దీనిని విభేదిస్తారు, కాని అనేకులు వీటిని వ్రాసింది ఒక్కరేనని ఒప్పుకుంటారు. అపోస్తులుల కార్యములు లూకా వ్రాసినట్లుగా చెప్పబడినది. కనుక చివరికి మత్తయి, మార్కు, లూకా, యోహాను, మరియు అపోస్తులుల కార్యములు లూకాతో పాటుగా చేర్చబడినవి. తరువాత పౌలు పత్రికలు, తరువాత యాకోబు పత్రిక, తరువాత హెబ్రీయులకు వ్రాయబడిన పత్రిక, ఒరిగను దానిని ఎవరు వ్రాసారో దేవునికే తెలుసు అంటాడు. తరువాత పేతురు పత్రిక చేర్చబడినది. ఇవే అనుకుంటాను నేను....

**డా. దానియేలు బి వల్లాస్:** యూదా.

**డా. డారెల్ బోక్:** యూదా. యూదా చివరిలో చేర్చబడినది, సరేనా? కనుక 9 మంది ఈ పుస్తకములను ప్రాముఖ్యముగా వ్రాసారు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** వారు అయితే అపోస్తులుల లేక అపోస్తులులతో సహచరులు. ఈ చర్చ ఇక్కడితో ముగిసిపోయింది.

**డా. డారెల్ బోక్:** అవును కశ్చితంగా.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** విద్యార్థులు ఇదే సరైనదని మరియు వారు సరిగానే యెంచుకున్నారని గ్రహించుకొనునట్లు ఇంకా దీనికైమైనా మీరు చేర్చగలరా?

**డా. దానియేలు బి వల్లాస్:** ఈ పుస్తకముల యొక్క రచయితలను గురించిన చర్చకూడా చేసానని అనుకుంటున్నాను ఇది ప్రారంభముకు రెండవ శతాబ్దముకు నడిపిస్తుంది. పాపియసు నుండి మనకు చర్చలు కలవు. మరియు యిరేనియసు యొక్క వివరణ దీనికి ముందునుండే మనదగ్గర కలదు. ఇగ్నేసియాసు అపోస్తులుల గురించి మాట్లాడుతున్నాడు. క్లెమెంటు మాట్లాడుతున్నాడు. ఈ చర్చలు ఈ పుస్తకములు వీరిచేతనే వ్రాయబడినవాని చెబుతున్నవి. వారింకా నూతన నిబంధనలో పుస్తకములను లేఖనములుగా గ్రహించవోయిననూ, ప్రారంభ సమయములో, అయిననూ వారు, "ఈ పుస్తకములను వ్రాసిన అధికారిక వ్యక్తులు వీరే" అని చెబుతున్నారు. అయితే మనము వాదించుచున్న విషయములలో ఒకటేమంటే, నేడు ఎవరైనా వచ్చి "మీకు తెలుసా, బైబిలులో 66 పుస్తకములు ఉన్నవి కాని నేను 67 పుస్తకమును చేర్చాలనుకుంటున్నాను. ఇదిగో దీనిని నేను వ్రాసాను కనుక ఇప్పుడు నేను ఎవరిని చేర్చుటకు కలవాలని" అడిగితే ఏమి చెప్పాలి. ఆశ్రమంలో ఉంచవలసిన వారిని ఎవరో ఒకరు మీకు ఎదురౌతుంటారు, వారు ఎప్పుడో ఒకప్పుడు ఇలాటి మాటలు చెబుతుంటారు. కాని మీరు నూతన నిబంధన ప్రతులను గమనిస్తే, అలాంటి మాట తప్పక ఎదురౌతుంది. సంఘమునకు "నేడు మనకున్నది హెబ్రీ బైబిలుగా పిలువబడుతున్న పూర్తిచేయుటకు కలుపబడినదని" చెప్పటానికి ఎంతకాలము పట్టింది. రెండవ శతాబ్దముకే హెబ్రీ గ్రంధమును పూర్తి గ్రంధముగా చూచుట ప్రారంభించారు. అయితే ఇప్పుడు మీకు నూతన నిబంధన ప్రతులు లభించాయి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** మంచిది, మరలా నేటికాలంలో ప్రశ్నేమిటంటే, బలవంతులు చరిత్రను వారికి అనుకూలమైన రీతిగా వ్రాసుకోలేదా? మరి దీనికి మీ సమాధానం ఏమిటి?

**డా. దానియేలు బి వల్లాస్:** బలవంతులు కాదది చేసినది అంటాను నేను, కాని వీరు సత్యమును ఎరిగిన వారు మరియు సత్యమును ప్రకటించిన వారు మరియు ప్రజలను ప్రేరేపించవారని అంటున్నాను, ఎందుకంటే వారిచ్చిన సందేశము అద్భుతముగా ప్రేరేపించదగినది మరియు ఎందుకంటే అది జీవితాలను మార్చగలిగినది.

**డా. డారెల్ బోక్:** మరియు మనము గమనించవలసిన మరొక ముఖ్యాంశము ఇవి గ్రంథస్థము చేయబడుట రోమీయుల రాజకీయ నాయకులు క్రైస్తవులవుటకు ముందే పూర్తిచేయబడినవి. కనుకనే మనకు రెండవ శతాబ్దపు అంతమునకున్న సమయములో యిరేనియసు మరియు మిగిలిన వారు సనాతనత్వమును ప్రోత్సహించుటకు వ్రాయబడినవి. వారే బిషప్పులు. ఎన్నో గొప్ప చర్చలు జరుగుచున్న సమయములో వీరే సంఘములో కొంత అధికారమును కలిగియున్నారు. కాని ప్రేరణ కలిగించేంతగా వాటిని మార్చినదేమిటి? వాటిని ప్రేరణాత్మకముగా మార్చినదేమంటే ఆ మాటలు

మరియు విషయాలు ఆచారముపై పూర్తిగా ఆధారపడియుండుట. మరియు దీనిలో మీకు ఆశ్చర్యకరమైన విషయాలున్నవి. నా ఉద్దేశము, మీరు పౌలు సహచరులలో ఒకరిని మీరు ఎంచుకున్నట్లైతే, సువార్తను వ్రాసినట్లుగా చెబుతున్న లూకా గారు సాధారణమైన పౌలు యొక్క సహచరుడు కాదని మనము మునుపటి కార్యక్రమంలో మాట్లాడుకున్నాము. పేతురు సహచరుడుగా ఉండి సువార్తను వ్రాసిన వాడని చెడుతున్నవాడు మార్కు అయుండకపోవచ్చును. చివరికి, అతడు పౌలు పరిచర్యలో ముందుకు కొనసాగలేక ఇంటికి వెళ్ళిపోయాడు. అతడు వెనక్కి వెళ్లిపోవుట వలన, పౌలు తన తరువాతి పరిచర్యకు అతనిని తీసుకు వెళ్ళలేదు. కనుక మీరు ఎక్కడో ఆకాశమునుండి తీసుకున్నట్లైతే మీరు ఇలాంటి వ్యక్తిని ఏర్పాటు చేసుకోరు. కనుక ఇలాంటి అనేక వ్యతిరేకతలు కలవు, నేను చెప్పినట్లుగా, వీటన్నిటినీ మనము ఆచారములు మధ్యలో అధికారికత విషయములో చిన్న అవమానకరమైన విషయాఅంశములంటాము.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** వీటన్నిటినీ ముగిస్తూ ఒక మాట చెప్పండి డాన్.

**డా. దానియేలు బి వల్లాస్:** నేను చెప్పే సత్యమేమంటే ఈ ప్రాధమిక సంఘ రచయితలు ఈ ప్రతులు అపోస్తులులచేత మరియు వారి సహచరులచేత వ్రాయబడిన వాణి గ్రహించి రెండవ శతాబ్దము తరువాత నుండి మరేదియో వాటికి పోల్చబడునటువంటి అధికారితను వాటికి ఆపాదించారు. మరియు చివరికి గ్రంథస్థము చేయబడవలసిన పుస్తకాలుగా ఆ పుస్తకాలెనే వారు అంగీకరించారు.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** మహోన్నతమైన విషయము. ఇప్పుడు మనకు మరొక కార్యక్రమము మాత్రమే మిగిలియున్నది, అది ప్రాధమికంగా, లేఖకులు మొదటి ప్రతులను మార్చలేదా? మరియు బర్ట్ ఎహెర్మన్ దానిని "మాస్కోటింగ్ జీసస్" అంటాడు ఆయన వ్రాత ప్రతులలో 400,000 రకములు కలవు, అన్నిరకముల పోలికలుగల వ్రాతలు కలవని చెబుతున్నాడు. కాని కేవలము 136,000 వచనాలు మాత్రమే ఉన్నవి.
138,162 పదాలు.

**డా. దానియేలు బి వల్లాస్:** 138,162 పదాలు.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** సరే, అంటే నూతన నిబంధనలోని ప్రతి పదానికి మూడేసి రకాల పదాలున్నాయన్నమాట. మరెప్పుడు మీరు అసలైన పదాలనే అపోస్తులుల ఉపయోగించిన పదాలనే వాడినట్లుగా మీకెలా తెలుస్తుంది? ఇది వచ్చేవారంలో మన చర్చనియాంశము. అధికారుల నుండి దానిని వినండి. మీరు తప్పక చూస్తారని అనుకుంటున్నాను.

**మా మరిన్ని టీవీ ప్రోగ్రామల్ని చూసేందుకు ఉచిత FREE John Ankerberg Show App download చెసుకోండి**

**“Pray to accept Jesus Christ” @ JAshow.orgను**

**Download చెసుకోండి**

**కాపీరైట్ 2015 ATRI.**